RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే
దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్  సంపుటి : 04  సంచిక : 272
గురువారం, సెప్టెంబర్ 17, 2026, పేజీలు - 4  వెల : 2/-

**నిత్యసత్యం**

అసూయతో బతికేవారికి సరైన నిద్ర ఉండదు.
అహంకారంతో బతికేవారికి సరైన మిత్రులుండరు.
అనుమానంతో బతికేవారికి సరైన జీవితమే ఉండదు.

## హైదరాబాద్‌ను నాలెడ్జ్ హబ్‌గా
# తీర్చిదిద్దుతున్నాం

■ మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవం వరకు మూసీ పునరుజ్జీవనం

[illegible]





**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** హైదరాబాద్‌ను పర్యాటకంగానే కాకుండా నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, వీ×, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తమ ఆఫ్ షోర్ క్యాంపస్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించాయని సీఎం తెలిపారు. భారత్ ఫ్యూచర్ సిటీని నెట్ జీరో సిటీగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పుకొచ్చారు. ఈరోజు (బుధవారం) అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డితో సింగపూర్ వాణిజ్య - పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎంతో వారు చర్చించారు. తెలంగాణలో సెమీ కండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు తెలిపారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్స్ సిటీ అభివృద్ధి అంశాలను సింగపూర్ ప్రతినిధులకు సీఎం వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం గాంధీ సరోవర్ వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు వివరించారు. రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు, రాత్రి వేళా.. రాబడి పెంచేలా (నైట్ ఎకానమీ) ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. పెట్టుబడులకు అన్నిరకాలుగా సహకరిస్తాం..రాష్ట్రంలో పెట్టుబడులకు అన్నిరకాలుగా తమ ప్రభుత్వం సహకరిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పెట్టుబడులపై సానుకూలంగా సింగపూర్ ప్రతినిధులు స్పందించారు. ఈ సందర్భంగా సింగపూర్ ప్రతినిధులను ఫ్యూచర్ సిటీలో డిసెంబర్‌లో నిర్వహించే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్

## సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు
# ఉపరాష్ట్రపతి



**హైదరాబాద్ :** విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరే డ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టె ంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్య క్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్య క్రమాలు కూడా నిర్వహించనున్నారు. ఇదే సమ యంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహి స్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సల హాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరి ంచనున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. 1948 సెప్టెంబ ర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూని యన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లు గా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహిం చగా. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా

## తిరుమలలో ముఖ్యమంత్రి చంద్రబాబు
# రెండో రోజు పర్యటన




**తిరుమల:** తిరుమలలో ముఖ్యమంత్రి చంద్ర బాబు రెండో రోజు పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా పలు ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో సీఎం పాల్గొన్నారు. తొలుత వైకుంఠం క్యూకా ంప్లెక్స్ వద్ద పిలిగ్రిమ్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ప్రారంభించారు. ఈవీ బస్సులు ప్రారంభించనున్న సీఎం: అనంతరం తిరుమలలో సీఎం చంద్రబాబు ఉచిత ధర్మ రథం బస్సులను ప్రారంభించారు. రిలయన్స్, భారత్ బయోటెక్ సంస్థలు ఈవీ బస్సులను తిరుమల తిరుపతి దేవస్థానానికి విరాళంగా అందించాయి. ఈ ఈవీ బస్సులను నారాయణ గిరి ఉద్యానవనాల వద్ద సీఎం జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం సీఎం చంద్రబాబు బస్సులో కొద్ది దూరం ప్రయాణించారు. నారాయణగిరి ఉద్యానవనాల నుంచి ఎస్వీ మ్యూజియం వరకు బస్సులో ఆయన ప్రయాణం సాగింది. ఆ తర్వాత టీటీడీ ఆధునికీకరించిన ఎస్వీ మ్యూజియాన్ని చంద్రబాబు ప్రారంభించారు. మ్యూజియంలో జీ౦3 అంతస్తులు, 19 గ్యాలరీలు, 14 వేల కళాఖండాలు ఉన్నాయి. ఈ కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబుతో పాటు ఈవో రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్యచౌదరి, బోర్డు సభ్యులు పాల్గొన్నారు. తిరుమల విశిష్టతను భక్తులు తిలకించేలా శ్రీవారి నిత్య కైంకర్యాలు, పూజా కార్యక్రమాలు త్రీడీ వీడియో ప్రదర్శన కోసం

### వాయు కాలుష్యంతో 'బలవన్మరణం' ఆలోచనలు రెట్టింపు



రోజురోజుకి పెరిగిపోతున్న వాయు కాలుష్యం కారణంగా బలవన్మరణానికి పాల్పడే ఆలోచనలు పెరుగుతున్నాయని ఓ తాజా అధ్యయనం వెల్లడించింది. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు నైట్రోజన్ డయాక్సైడ్‌వల్లనే అత్యధిక ముప్పు పొంచి ఉందని తెలిపింది. వాయు కాలుష్య కారకాలకు గురికావడం వల్ల బలవన్మరణాల రేటు పెరిగే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు గుర్తించారు. యూకేలోని క్వీన్స్ యూనివర్శిటీ బెల్ఫాస్ట్‌కు చెందిన పరిశోధనా బృందం ఈ అధ్యయనాన్ని నిర్వహించింది. వాయు కాలుష్యం బలవన్మరణాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందనే అంశంపై పరిశీలించిన 29 అధ్యయన ఫలితాలను ఈ బృందం లోతుగా విశ్లేషించింది. తాజాగా 'జర్నల్ ఆఫ్ ఎపిడెమియాలజీ అండ్ కమ్యూనిటీ హెల్త్' అనే వైద్య పత్రికలో ఈ వివరాలు ప్రచురితమయ్యాయి. అయితే,

## కేసీఆర్ ఫాంహౌస్ భూములపై విచారణ..
# 30 రోజుల్లో నివేదిక:

■ ఫామ్‌హౌస్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని ఆరోపణ
■ నెల రోజుల్లో విచారణ పూర్తి చేయాలని అధికారులకు సూచన
■ ప్రభుత్వ భూమిని నిరుపేదలకు పంచుతామని సీఎం ప్రకటన
■ కల్వకుంట్ల కుటుంబానికి 439 ఎకరాలు ఉన్నాయని వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌పై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. బుధవారం శాసనసభలో మాట్లాడిన ఆయన, ఈ విచారణను 30 రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. కేసీఆర్‌కు 700 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందో లేదో నిగ్గుతేల్చాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందులో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ విషయాన్ని కేసీఆర్ ఎందుకు వెల్లడించలేదని ఆయన ప్రశ్నించారు. విచారణలో ఆ భూమి ప్రభుత్వానిదని తేలితే, దాన్ని నిరుపేదలకు పంచిపెడతామని సభలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల కుటుంబానికి ఉన్న భూముల వివరాలను కూడా రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ కుటుంబానికి సిద్దిపేటలో 67.5 ఎకరాలు, కేటీఆర్ కుటుంబానికి 123 ఎకరాలు, హరీశ్‌రావు కుటుంబానికి 30 ఎకరాలు, కవిత కుటుంబానికి 37 ఎకరాల భూమి ఉన్నట్లు తెలిపారు. తొమ్మిది జిల్లాల పరిధిలోని 24 మండలాల్లో కల్వకుంట్ల కుటుంబానికి మొత్తం 439 ఎకరాల భూమి ఉందని ఆయన పేర్కొన్నారు. జోగినపల్లి సంతోష్ ుమార్ కుటుంబానికి 79 ఎకరాలు, నవీన్ రావుకు 52 ఎకరాలు, కొండల్ రావుకు 48

## ఇంధన పొదుపుతో దేశానికి
# మరింత భద్రత



**హైదరాబాద్, సెప్టెంబర్ 16:**
ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రమని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ ఉత్పత్తితో పాటు విద్యుత్ పొదుపుపైనా దృష్టి సారించాలని తెలిపారు. (బుధవారం) ఉదయం హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో జరిగిన – ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ నిర్వహించే 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్–2026' కార్యక్రమానికి భట్టి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే అవసరం లేకుండా పొదుపు చేసే విద్యుత్ యూనిటే చౌకైనదని చెప్పుకొచ్చారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడొద్దని.. ఇంధన సామర్థ్యం ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే వ్యూహమని తెలిపారు. మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలతో విద్యుత్ వినియోగాన్ని తగ్గించాలని డిప్యూటీ సీఎం సూచించారు. స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్‌తో విద్యుత్ వృథాను అరికట్టాలన్నారు. ప్రతి మెగావాట్ విద్యుత్ డిమాండ్ తగ్గితే విద్యుత్ వ్యవస్థపై ఒత్తిడి తగ్గుతుందని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతుందన్నారు. పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు మరింత విద్యుత్ అవసరమని వెల్లడించారు. తక్కువ పీక్ డిమాండ్‌తో విద్యుత్ ఉత్పత్తి, ట్రాన్స్‌మిషన్‌పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. ఇంధన

## తహసీల్దార్ కార్యాలయాల నిర్మాణం కోసం
# టెండర్లు పిలిచాం



**హైదరాబాద్, సెప్టెంబర్ 16 :**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు (బుధవారం) ప్రారంభమయ్యాయి. తహసీ ల్దార్ కార్యాల యాల గురించి సభలో చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమాధానం ఇచ్చారు. చాలా చోట్ల తహసీల్దార్ కార్యాల యాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయని ప్రస్తావించారుకాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.640 కోట్లతో కొత్త ఎమ్మార్వో భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే తహసీల్దార్ కార్యాలయాలను నిర్మించడం కోసం టెండర్లు పిలిచామని చెప్పుకొచ్చారు. అవసరమైన ప్రాంతాల్లో ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలను నిర్మిస్తామని స్పష్టం చేశారు. ఆదిలాబాద్‌లో నిర్మాణంలోని కార్యాలయాన్ని త్వరగా నిర్మించి ప్రారంభిస్తామని మంత్రి

## టైర్-2 నగరాల్లో ఐటీ టవర్లు కూడా
# ఏర్పాటు చేశాం




**న్యూఢిల్లీ:** భారత నగరాలను ప్రజల కోసం ఎలా ఉపయో గించుకోవాలనే అంశంపై న్యూఢిల్లీలో జనాగ్ర హ నిర్వహించిన 'షెహెరోన్ పే చర్చ'లో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఉన్న భారత్‌ఎక్స్‌పీరియెన్షి యల్ సెంటర్‌ను కేటీఆర్ సందర్శించారు. ప్రజా ప్రయోజనం కోసం ఏఐ పరిష్కారాలపై పని చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు. ఎ ార్లమెంటేరియన్లు మహువా మాజీ, ఎస్ నిరంజన్ రెడ్డి, జనాగ్రహ సీఈవో శ్రీకాంత్ విశ్వనాథన్‌లతో జరిగినప్యానెల్ చర్చలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో అనుసరించిన ఉత్తమ విధానాలు, పద్ధతుల గురించి కేటీఆర్ మాట్లాడారు. నగర పాలక సంస్థలకు నిధుల లభ్యత అనేది ఒక పెద్ద చాలెంజ్ అని... మన నగరాలను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి వినూత్నమైన, అందరినీ కలుపుకుపోయే పరిష్కారాలు అవసరమని ఈ సందర్భంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల గురించి కేటీఆర్ వివరించారు. ప్రతీ జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి, మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం వంటి కొన్నికార్యక్రమాలను మా ప్రభుత్వం చేపట్టింది.. అదేవిధంగా అనేక ద్వితీయ శ్రేణి (టైర్-2) నగరాల్లో ఐటీ టవర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. పట్టణ రవాణా, ప్రజా రవాణ వ్యవస్థల గురించి కేటీఆర్ మాట్లాడుతూ.. హై స్పీడ్ రైలు నెటవర్క్‌లను మెరుగుపరచడంపై ప్రభుత్వాలు దృష్టి సారిస్తే, అది పెద్ద నగరాలపై భారాన్ని తగ్గించడంలో

# అధికారుల పనితీరుపై ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం

● అభివృద్ధి పనుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు





**చేగుంట సెప్టెంబర్ 16 మెదక్ టుడే న్యూస్**
అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు అలసత్వం వహిస్తే శాఖాపరమైన కఠిన చర్యలు తప్పవని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి ఫలాలు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. బుధవారం చేగుంట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన రెండో సర్వసభ్య సాధారణ సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల పనితీరుపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. మూడు నెలలకోసారి జరిగే కీలక సమావేశానికి పలువురు శాఖల అధికారులు గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. విద్యాశాఖపై సమీక్ష సందర్భంగా ఇన్‌చార్జ్ ఎంఈవో నీరజతో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందేలా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని, విద్యార్థుల నమోదు పెరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, పౌష్టికాహార పంపిణీపై జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవితో కలిసి సమీక్షించారు. గృహనిర్మాణ శాఖ సమీక్షలో భాగంగా మండలానికి మంజూరైన 104 ఇళ్లలో 50 ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామాల్లో సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల సహకారంతోనే అభివృద్ధి పనులు సమర్థవంతంగా ముందుకు సాగుతాయని పేర్కొంటూ, ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని అన్ని శాఖల అధికారులకు సూచించారు. పంచాయతీరాజ్ పరిధిలో చేపడుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రమాదకర విద్యుత్ స్తంభాలు, వేలాడుతున్న తీగలను వెంటనే సరిచేయాలని సూచించారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా దోమలు, ఈగల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేయాలని సర్పంచ్‌లకు సూచించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సౌజన్య డెంగ్యూ నివారణపై అవగాహన కల్పించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా గ్రామీణ యువత, రైతాంగం సరికొత్త ఉపాధి మార్గాలు, ఆధునిక వ్యవసాయ విధానాల వైపు అడుగులు వేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పట్టణాల్లో క్లౌడ్ కిచెన్‌ల ద్వారా కొత్త ఉపాధి అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని, గ్రామీణ ప్రాంతాల్లో వంట నైపుణ్యం ఉన్నవారు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని సూచిం చారు. స్వచ్ఛమైన పాలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్నందున పాడి పరిశ్రమతో పాటు బయోగ్యాస్, ఇథనాల్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని అన్నారు. భవిష్యత్తులో మొక్కజొన్న కీలక వాణిజ్య పంటగా మారే అవకాశం ఉందని, మొక్కజొన్న వ్యర్థాలతో బయో-ప్లాస్టిక్ ఉత్పత్తులు, పేపర్లు, బాటిళ్లు, ప్లేట్లు తదితర వస్తువుల తయారీతో పాటు ఇథనాల్ ఉత్పత్తికి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ప్రకృతి వనరులు, వర్షపు నీటిని సమర్థవ ంతంగా సద్వినియోగం చేసుకుంటూ పర్యా వరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని ఎమ్మెల్యే సూచించారు. రాబోయే కాల ంలో సాంకేతిక, ఆర్థిక రంగాల్లో వేగవంతమైన మార్పులు చోటుచేసుకోనున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలు కూడా అం దుకు అనుగుణంగా సిద్ధం కావాలని పిలు పునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి హేమ భార్గవి, డిటిఎ మ్ఆర్వో రమేష్, ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి , వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యద ర్శులు, మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వినాయకుడి సన్నిధిలో స్నేహ యూత్ అన్నదానం

● మూడో రోజు పూజల సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ





**పాపన్నపేట,సెప్టెంబర్,16, మెదక్ టుడే న్యూస్:**
మండల కేంద్రమైన పాపన్నపేటలోని కుమ్మరిగైన పోచమ్మ గుడి వద్ద వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు పూజలను పురస్కరించుకుని బుధవారం స్నేహ యూత్ ఆధ్వర్యంలో వినాయక మందిరం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. భక్తులకు సేవ చేయడం ఆనందంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో స్నేహ యూత్ అధ్యక్షుడు బెస్త ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఉప్పరి యోగేష్, క్యాషియర్ రఘుపతి గంగాధర్, సలహాదారు శాంతపురం కిరణ్, యూత్ సభ్యులు భూపతి హనుమంతు, బెస్త శ్రీశైలం, బెస్తలాలు, రంగంపేట రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మధుర నగర్‌లో ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

### మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం



● శాలువాతో నందారం దంపతులను ఆహ్వానించిన కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు
● పూర్తి ఖర్చులతో అన్నదానం ఏర్పాటు చేసిన నరసింహ గౌడ్
● కాలనీ అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషి ఎనలేనిది: కాలనీ పెద్దల ప్రశంస

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలోని మధుర నగర్ కాలనీలో శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా శనివారం (19వ తేదీ) గణనాథుడి సన్నిధిలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ నందారం నరసింహ గౌడ్ – శ్రీమతి ఉమారాణి దంపతులు తమ సొంత ఖర్చులతో అన్నదాన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, పెద్దలు శ్రీ నందారం నరసింహ గౌడ్ గారి నివాసానికి స్వయంగా వెళ్లి, దంపతులను శాలువాతో సత్కరించి, ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, జనరల్ సెక్రెటరీ రఘుపతి రెడ్డి మాటాడుతూ... మధుర నగర్ కాలనీ అభివృద్ధిలో నందారం నరసింహ గౌడ్ గారి పాత్ర ఎంతో గొప్పదని కొనియాడారు. స్థానిక శాసనసభ్యుల (ఎమ్మెల్యే) సహకారంతో కాలనీలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించి, పనులను దగ్గరుండి చేయించారని గుర్తుచేసుకున్నారు. కాలనీ ప్రజల సంక్షేమానికి నిరంతరం తపిస్తూ, ఇప్పుడు గణనాథుని నవరాత్రుల వేళ పూర్తి ఖర్చును తామే భరించి ఇంతటి బృహత్తర అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా, అభినందనీయంగా ఉందని వారు పేర్కొన్నారు. శనివారం నాడు జరిగే ఈ అన్నదాన కార్యక్రమంలో కాలనీ ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కాలనీ ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ జాయింట్ సెక్రెటరీ మధు, సభ్యులు చిన్న చారి, కాలనీ పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 52 మందికి ఉచిత కంటి ఆపరేషన్లు



**చేగుంట సెప్టెంబర్ 16 మెదక్ టుడే న్యూస్**
చేగుంట – లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో ప్రోగ్రాం నెంబర్ 223 కింద ఉచిత కంటి ఆపరేషన్ల కార్యక్రమం నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం వారి సహకారంతో, ఐ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ మంచుకట్ల శ్రీనివాస్ అధ్యక్షతన కాసనపల్లి, చందాయిపేట్, గొల్లపల్లి గ్రామాలకు చెందిన 52 మందిని ఉచిత కంటి ఆపరేషన్ల కోసం ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు లయన్ రాజనకు రామచంద్రం మాట్లాడుతూ – పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడమే తమ లక్ష్యమని, భవిష్యత్తులో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని అన్నారు. సహకరించిన మల్లారెడ్డి హాస్పిటల్ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ హెల్త్ చైర్ పర్సన్ స్వర్గం సిద్ధి రాములు, ఆకుల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న శివునూర్ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 8వ మెగా హెల్త్ క్యాంప్ 210 మందికి వైద్య పరీక్షలు



**చేగుంట సెప్టెంబర్ 16 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం చిన్న శివునూర్ గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ చేగుంట ఆధ్వర్యంలో 8వ మెగా ఉచిత హెల్త్ క్యాంప్ ను బుధవారం (16-09-2026) గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. మల్లారెడ్డి హాస్పిటల్, సూరారం సౌజన్యంతో, వైద్యులు డా. చంద్రవర్ధన్, డా. చందన్, మార్కెటింగ్ మేనేజర్ హరి సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు రాజనకు రామచం ద్రం, డిస్ట్రిక్ట్ సెక్రటరీ ఆకుల సుఖేందర్, డిస్ట్రిక్ట్ హెల్త్ క్యాంప్స్ చైర్ పర్సన్ స్వర్గం సిద్దిరాములు పర్యవేక్షించారు. ఈ క్యాంప్ లో సుమారు 210 మంది గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి స్వామి గౌడ్, ఉప సర్పంచ్ ప్రశాంత్, వార్డు మెంబర్లు, ఆకుల సంజీవ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## చంద్రకళ గోపాల్ నివాసంలో వినాయక పూజల్లో పాల్గొన్న మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ ఉపేందర్ రెడ్డి తలారి రాములు



**అమీన్‌పూర్, సెప్టెంబర్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలోని మాజీ కౌన్సిలర్ కొల్లూరు చంద్రకళ గోపాల్ నివాసంలో ప్రతిష్టించిన వినాయక నవరాత్రి పూజా మహోత్సవాల్లో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, తలారి రాములు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి ఆహ్వానం మేరకు విచ్చేసిన నాయకులు, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. దర్శనానంతరం మాజీ కౌన్సిలర్ కొల్లూరు చంద్రకళ గోపాల్ దంపతులు మాజీ చైర్మన్ పాండురంగారెడ్డితో పాటు ఇతర నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి మాట్లాడుతూ: ఐక్యతకు ప్రతీక: గణేష్ నవరాత్రులు ప్రజలంతా కులమతాలకు అతీతంగా కలిసిమెలిసి ఐక్యతతో జరుపుకునే గొప్ప పండుగ అని, వీధి వీధినా భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. సుఖసంతోషాలు కలగాలి: విఘ్నేశ్వరుని ఆశీస్సులతో అమీన్‌పూర్ గ్రామ ప్రజలందరి జీవితాల్లోని ఆటంకాలు, విఘ్నాలు తొలగిపోయి, అందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు. శాంతియుత వేడుకలు: నవరాత్రులను యువత, కాలనీ వాసులు ఎంతో ఉత్సాహంగా, శాంతియుత వాతావరణంలో భక్తిభావంతో నిర్వహించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాటకు కట్టుబడి 24 గంటల్లోనే రంగంలోకి



■ మార్కెట్ స్థలంలో పనులను వేగవంతం చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్ సెప్టెంబర్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలో గురువారం, ఆదివారం నిర్వహించే కూరగాయల మార్కెట్ తరలింపు/ఏర్పాటు అంశంపై ఇచ్చిన మాటకు కట్టుబడి పనులు వేగవంతమయ్యాయి. నిన్న మార్కెట్ వ్యాపారులతో జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీ మేరకు, అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి 24 గంటలు గడవకముందే రంగంలోకి దిగారు. ఈరోజు సాయిరాం నగర్ ఎంక్లేవ్ ఫేస్-2 సమీపంలోని ప్రభుత్వ స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించి, జేసీబీ యంత్రాలను రప్పించి అక్కడున్న చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను యుద్ధప్రాతిపదికన శుభ్రం చేయించారు. స్థలాన్ని మార్కెట్‌కు అనువుగా చదును చేసే పనులను అక్కడే ఉండి స్వయంగా పర్యవేక్షించారు. అనంతరం మార్కెట్ వ్యాపారులతో కలిసి స్థలాన్ని పరిశీలించి, వ్యాపారులకు స్టాళ్లు, స్థానికులకు రాకపోకలు, వాహనాల పార్కింగ్‌కు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి మాట్లాడుతూ:“నిన్నటి సమావేశంలో మార్కెట్ వ్యాపారుల సాధకబాధకాలను విన్న తర్వాత తక్షణమే సమస్యను పరిష్కరిస్తామని మాట ఇచ్చాం. ఇచ్చిన మాట ప్రకారం మరుసటి రోజే సాయిరాం నగర్ ఎంక్లేవ్ ఫేస్-2 వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో జేసీబీలతో క్లీనింగ్ పనులు ప్రారంభించాం. గురువారం, ఆదివారాల సంత వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినకుండా, ప్రజలకు ట్రాఫిక్ లేదా ఇతర సమస్యలు తలెత్తకుండా అన్ని వసతులతో మార్కెట్ కోసం స్థలాన్ని సిద్ధం చేస్తున్నాం.
ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుంటాం.
'ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, తలారి రాములు, గ్రామ పెద్దలు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.


# గణేష్ మండపాలపై పోలీసుల నిఘా పటిష్టం



■ సీసీ కెమెరాలతో నిరంతర నిఘా.. రాత్రివేళల్లో అప్రమత్తంగా ఉండాలి
■ పాయింట్ బుక్‌లను తనిఖీ చేసిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్,సెప్టెంబర్,16,మెదక్ టుడే న్యూస్:**
గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. బుధవారం మెదక్ పట్టణంలోని పలు గణేష్ మండపాలను సందర్శించిన ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలి ంచారు. మండపాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది పాయింట్ బుక్‌లను తనిఖీ చేసి, విధుల్లో నమోదు చేస్తున్న వివరాలను పరిశీలించారు. సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రాత్రివేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మండపాల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించిన ఎస్పీ.. అవి నిరంతరం పనిచేసేలా చూడాలని, అవసరమైన ప్రాంతాలన్నీ కెమెరాల పరిధిలోకి వచ్చేలా నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచించారు. గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్పీ కోరారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు మహేష్, సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# పాపన్నపేట విద్యుత్ యూనియన్ అధ్యక్షుడిగా ఎండీ. సమీర్



■ 1104 సబ్ డివిజన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**పాపన్నపేట, సెప్టెంబర్ 16, మెదక్ టుడే న్యూస్:**
పాపన్నపేట విద్యుత్ సబ్ డివిజన్ 1104 యూనియన్ ఎన్నికలు బుధవారం పాపన్నపేటలోని మంజీరా గార్డెన్స్‌లో నిర్వహించారు. మెదక్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల సమక్షంలో జరిగిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షుడిగా ఎండీ. సమీర్ (ఏఎల్ఎం, పాపన్నపేట), ఉపాధ్యక్షుడిగా పి. రవీందర్ (ఆర్టిజన్, పాపన్నపేట), కార్యదర్శిగా ఆర్. పనిందర్ (ఏఎల్ఎం, పెద్దశంకరంపేట), అదనపు కార్యదర్శిగా కే. మోహన్ (ఆర్టిజన్, టేక్మాల్) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఈ సందర్భంగా పలువురు నాయకులు, ఉద్యోగులు అభినంద నలు తెలిపారు. యూనియన్ సభ్యుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మెదక్ సర్కిల్ నాయకులు న్యాత ప్రసాద్, విట్టల్, కామారం శ్రీనివాస్, టేక్మాల్ సంగయ్య, డి. శివరాం నాయక్, రవీందర్ గౌడ్, గంట సుధీర్, ప్రశాంత్, ఎండీ. యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తును అంచనా వేస్తూ, సుస్థిరత సాధించండి

■ ఆతిథ్య ఉపన్యాసంలో గీతం విద్యార్థులకు డాక్టర్ బొబ్బా ఉద్బోధ

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
బ్యాటరీ అధునాతన సాంకేతికతలపై పట్టు సాధించాలని, మరీ ముఖ్యంగా ఇంటెలిజెంట్ బ్యాటరీ పరిజ్ఞానం ద్వారా వర్తమానాన్ని తెలుసుకుంటూ, భవిష్యత్తును అంచనా వేస్తూ, సుస్థిరమైన రేపటిని సాధ్యం చేసుకోవాలని స్మార్ట్ ఎకో ఎలక్ట్రిక్ డ్రైవ్స్ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ డాక్టర్ ఫణీంద్రబాబు బొబ్బా సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్, ఈఈసీఈ విభాగం ఆధ్వర్యంలో 'బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ, పునర్ వినియోగంలో ఏఐ, ఎంఎల్ వినియోగం' అనే అంశంపై బుధవారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. డాక్టర్ బొబ్బా, బ్యాటరీ ఆరోగ్య పర్యవేక్షణ (బీహెచ్ఎం), ఆరోగ్య స్థితి (ఎస్ఓహెచ్), మిగిలిన ఉపయోగకర జీవితం (ఆర్.యూఎల్), ముందస్తు నిర్వహణ, బ్యాటరీ పునర్వినియోగం, మరోసారి వినియోగించడం వంటి వాటిపై దృష్టి సారిస్తూ, ఎలక్ట్రిక్ వాహనాలు, శక్తి-నిల్వ వ్యవస్థలలో కృత్రిమ మేధస్సు (ఏఐ), మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) యొక్క పెరుగుతున్న పాత్రను ప్రముఖంగా ప్రస్తావించారు. వోల్టేజ్, కరెంట్, ఉష్ణోగ్రత,



ఛార్జ్-డిశ్చార్జ్ సరళి వంటి బ్యాటరీ పారావింతుల యొక్క ఏఐ/ఎంఎల్-ఆధారిత విశ్లేషణ, బ్యాటరీ ఆరోగ్యాన్ని అంచనా వేయడానికి, క్షీణత, వైఫల్యాలను ముందుగా ఊహించడానికి భద్రతను పెంచడానికి, బ్యాటరీ జీవిత కాలాన్ని పొడిగించడానికి ఎలా సహాయపడుతుందో డాక్టర్ బొబ్బా వివరించారు. ఏఐ-ఆధారిత బ్యాటరీ గుర్తింపు, వర్గీకరణ, పదార్థాల పునరుద్ధరణ, పునర్ వినియోగం గురించి కూడా ఆయన చర్చించారు. వలయాకార, సుస్థిర బ్యాటరీ ఆర్థిక వ్యవస్థను నిర్మించడంలో వాటి ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించడానికి కేస్ స్టడీలతో పాటు ఆయన చేసిన పరిశోధన ప్రచురణలను కూడా చూపారు. విద్యార్థుల ప్రశ్నలకు బదులిస్తూ, వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈఈసీఈ విభాగాధిపతి ప్రొఫెసర్ ప్రశాంత ఆర్. ముడిమేల సమక్షంలో గీతం స్కూల్ ఆఫ్ కోర్ ఇంజనీరింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ రమేష్ వడ్డి, డాక్టర్ బొబ్బాను సత్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఈఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ జి. శ్రీనివాస్, డాక్టర్ పి.వి. రామకృష్ణ సమన్వయం చేశారు. 'రండి, ప్రతిభను చాటి స్ఫూర్తినివ్వండి' గీతం హైదరాబాదులో ఆకట్టుకున్న బోధనేతర సిబ్బంది సాంస్కృతిక ఉత్సవంగీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని విద్యాపరమైన ఆవిష్కరణ, పురోగతి కేంద్రం (సీఏఐఏ), బోధనేతర సిబ్బంది (ఎన్.టి.ఎస్)లలో ప్రతిభ, సృజనాత్మకత, సామూహిక స్ఫూర్తిని చాటిచెప్పే ఒక ఉత్సాహభరితమైన వేడుక అయిన ఎన్.టి.ఎస్. సాంస్కృతిక ఉత్సవం 2026ను బుధవారం నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు ప్రారంభించారు. విశ్వవిద్యాలయం యొక్క అభివృద్ధి చెందుతున్న ప్రమాణాలు, ఆకాంక్షలకు అనుగుణంగా, సిబ్బంది తమ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలని, వృత్తి పరమైన అభివృద్ధిని స్వీకరించాలని, ఇంకా అధిక సామర్థ్యం కోసం కృషి చేయాలని ప్రోత్సహించారు. గీతం మూడు ప్రాంగణాలలో బోధనేతర సిబ్బంది అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా, ఉద్యోగులు తమలో దాగి ఉన్న ప్రతిభను ప్రదర్శించడానికి, సహోద్యోగులతో మమేకమవ్వడానికి, మరింత భాగస్వామ్యం, సహకారం, స్నేహభావాన్ని పెంపొందించుకోవడానికి సీఏఐఏ ఒక వేదికను సృష్టించింది. ఈ కార్యక్రమంలో పలువురు బోధనేతర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. అత్యుత్తమ ప్రదర్శనలు కనబరిచిన వారికి జ్ఞాపికలు, గుర్తుండిపోయే బహుమతులు అందజేశారు. 'రండి, ప్రదర్శించండి, వేడుక జరుపుకోండి, స్ఫూర్తినివ్వండి' అనే ఈ ప్రత్యేకమైన, ఆనందదాయకమైన వేదికను సృష్టించినందుకు సీఏఐఏకు సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు.

# కర్నాల్‌పల్లి వాసికి రూ.2 లక్షల ఎల్‌ఓసీ
## అందజేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**చేగుంట సెప్టెంబర్ 16 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం కర్నాల్‌పల్లి గ్రామానికి చెందిన వడ్ల మహేష్ కు దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చొరవతో రూ. 2,00,000/- విలువైన ఎల్‌ఓసీ మంజూరు చేయించిఅం దజేశా రు. అనారోగ్యంతో బాధపడుతున్న మహేష్ వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యేను సంప్రదించగా వెంటనే స్పందించి ఎల్‌ఓసీ ఇప్పించారు. ఆపద సమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యేకు మహేష్ కుటు ంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో



కర్నాల్‌పల్లి ఉప సర్పంచ్ శివ కుమార్, మండల అధ్యక్షులు నారాయణరెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు, మండల నాయకులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీత వర్ణంలో దర్శనమిచ్చిన రుద్రారం సిద్ధి గణపతి

■ ఘనంగా గణేష్‌గడ్డ వార్షిక బ్రహ్మోత్సవాలు: మూడో రోజు విశేష పూజలు, హోమం

■ 12 రోజుల పాటు 12 దివ్య రూపాల్లో దర్శనమివ్వనున్న గణనాథుడు

**పటాన్‌చెరు, సెప్టెంబర్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పరిధిలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీ రుద్రారం 'శ్రీ గణేష్‌గడ్డ' సిద్ధి గణపతి దేవస్థానంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం మూడో రోజు ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. వేకువజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో విశేష అభిషేకం నిర్వహించి, లోకకల్యాణార్థం ప్రత్యేక హోమాన్ని సంప్రదాయబద్ధంగా జరిపించారు. మూడో రోజు స్వామి



వారు పీత వర్ణంలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. సర్వాంగ సుందరంగా అలంకరించిన సిద్ధి గణపతిని దర్శించుకునేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదానం అందజేశారు. 12 రోజుల పాటు 12 విశేష అవతారాలురుద్రారం గణేష్‌గడ్డ క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 12 రోజుల పాటు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాల్లో ప్రతిరోజూ ఒక్కో విశేష అవతారంలో స్వామివారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పిస్తారు. నిత్యం స్వామివారికి జరిగే విశేష అభిషేకాలు, అలంకరణలు, హోమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. కోరిన కోర్కెలు



తీర్చే కొంగుబంగారంగా, విఘ్నాలు బాపే మహిమాన్విత క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన గణేష్‌గడ్డలో ఈ 12 రోజుల పాటు విశేష పూజల్లో పాల్గొంటే శుభ ఫలితాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, ఆలయ అర్చక బృందం, సిబ్బంది, గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ అన్ని ఏర్పాట్లు చేసింది.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



■ బారికేడింగ్, లైటింగ్‌పై ప్రత్యేక దృష్టి..గజ ఈతగాళ్లు, మత్స్యకారులను షిఫ్టుల వారీగా అందుబాటులో ఉంచాలి

■ అపశృతులకు తావులేకుండా శాఖల సమన్వయంతో నిమజ్జనం నిర్వహించాలి

కొంటూరు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్,సెప్టెంబర్,16,మెదక్ టుడే న్యూస్:**
వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. కొంటూరు చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను ఎస్పీ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వాహనాల రాకపోకలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని, రాత్రివేళల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా తగినంత లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. భక్తులు, చిన్న విగ్రహాలు, భారీ విగ్రహాలతో వచ్చే వాహనాలకు ప్రత్యేక మార్గాలు ఏర్పాటు చేసి, అవసరమైన ప్రాంతాల్లో బారికేడింగ్ చేపట్టాలని ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు నిమజ్జన ప్రాంతంలోకి అనవసర వాహనాలను అనుమతించవద్దని, ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పోలీసు అధికారులకు సూచించారు. నిమజ్జన సమయంలో అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా జేసీబీలు, క్రేన్లు, అగ్నిమాపక వాహనాలు, అత్యవసర సేవలు, ప్రథమ చికిత్స కేంద్రాలు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. మత్స్యకారులు, గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా విధుల్లో ఉంచి, నిమజ్జన ప్రాంతంలో భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు తనిఖీలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ఏర్పాట్లకు వినియోగించే వాహనాలు, యంత్రాల వినియోగానికి సంబంధించిన డ్యూటీ వివరాలు, సిబ్బంది సంతకాలు,రోజువారీ రికార్డులను తప్పని సరిగా నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. సంబంధిత శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అంశాన్ని ముందుగానే పర్యవేక్షించాలని, నిమజ్జన కార్యక్రమాన్ని సురక్షితంగా, ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించాలని ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి, వైస్ చైర్మన్ నరేష్, సీఐలు సందీప్ రెడ్డి, కృష్ణమూర్తి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


# లోధి సామాజిక వర్గ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

■ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించాలి.. సామాజిక వివక్షకు తావులేదు

**మెదక్,సెప్టెంబర్,16,మెదక్ టుడే న్యూస్:**
లోధి సామాజిక వర్గ ప్రజలు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, డాక్టర్ బాల లక్ష్మీరంగు పేర్కొన్నారు. లోధి సామాజిక వర్గంపై ఎలాంటి సామాజిక వివక్షకు తావు ఉండకూడదని వారు అన్నారు. లోధి సామాజిక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి తదితర సమస్యలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు బుధవారం బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలంలోని లోధి సామాజిక వర్గం కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా సంఘాల ప్రతినిధులు, ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్య,



ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, ఆర్థికాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రిజర్వేషన్లు, వృత్తిపరమైన అవకాశాలు తదితర అంశాలపై ప్రజల నుంచి అభిప్రాయాలు, వినతులను స్వీకరించారు. తమ సామాజిక, ఆర్థిక పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి, అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని లోధి సామాజిక వర్గ ప్రతినిధులు కమిషన్‌ను కోరారు. ఈ సందర్భంగా బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ మాట్లాడ ుతూ. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి నేరుగా అభిప్రాయాలు సేకరించడం ద్వారా వారి వాస్తవ



పరిస్థితులను తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. లోధి సామాజిక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులు, విద్యా, ఉపాధి అవకాశాలను సమగ్రంగా పరిశీలిస్తామని చెప్పారు. ప్రజలు అందించిన వినతులు, సూచనలు, అభిప్రాయాలను పరిశీలించి, కమిషన్ పరిధిలో అధ్యయనం అనంతరం ప్రభుత్వానికి తగిన నివేదికలు, సిఫార్సులు అందజేస్తామని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. పెద్ద శంకరంపేట మండలంలోని ఆరేపల్లి, పెద్ద శంకరంపేట, కమలాపూర్ గ్రామాల్లో 43 కుటుంబాలకు చెందిన 179 మంది, రేగోడు మండలంలోని కొత్వాన్‌పల్లి గ్రామంలో 19 కుటుంబాలకు చెందిన 77 మంది లోధి సామాజిక వర్గ ప్రజలు ఉన్నట్లు తెలిపారు.
కుల ధ్రువీకరణ పత్రం పొందే విషయంలో అవగాహన లేక కొందరు ముదిరాజ్ కులంలో ధ్రువీకరణ పత్రాలు పొందుతున్నట్లు తమ దృష్టికి వచ్చిం దన్నారు. లోధి సామాజిక వర్గ ప్రజలకు మరిన్ని విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడ ంతో పాటు సామాజికంగా ముందుకు తీసు కెళ్లేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఎలాంటి సామాజిక వివక్షకు గురికాకుండా చూడాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఆర్డీవో రమాదేవి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఉపేందర్, తహసీల్దార్ నారాయణ, ఎంపీడీవో క్రాంతికుమార్, సర్పంచ్ జంగం రేణుక శ్రీనివాస్, సంబంధిత జిల్లా అధికారులు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, లోధి కుల సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున హిల్స్‌లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

● నందారం బ్రదర్స్ సహకారంతో వైభవంగా ఏర్పాట్లు.. 20న మహా అన్నదానం

**అమీన్‌పూర్, సెప్టెంబర్ 16: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ, మల్లికార్జున హిల్స్ మెంబర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయి. పర్యావరణ పరిరక్షణను కాంక్షిస్తూ గత ఏడు సంవత్సరాలుగా నిరంతరాయంగా ఇక్కడ మట్టి వినాయకుడినే ప్రతిష్ఠించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం విశేషం. అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నర



సింహ గౌడ్, నందారం రమేష్ గౌడ్ (నందారం బ్రదర్స్) వారి కుటుంబ సభ్యుల సంపూర్ణ సహకారంతో ఈ వినాయక మండపాన్ని అత్యంత సుందరంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మల్లికార్జున హిల్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కాలనీవాసులు మాటాడుతూ:కాలనీ అభివృద్ధిలో నందారం బ్రదర్స్ పాత్ర ప్రశంసనీయం: కాలనీలో ఎలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందిస్తూ, నిరంతరం అండగా నిలిచే వ్యక్తిత్వం నందారం బ్రదర్స్‌ది. ప్రజాసేవకే కాకుండా ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలకు వారు ఎల్లప్పుడూ ముందుంటారు. మండప నిర్మాణానికి ప్రత్యేక సహకారం: గత ఏడేళ్లుగా పర్యావరణహిత మట్టి గణపతి పూజలకు అండగా నిలుస్తున్న నందారం బ్రదర్స్, ఈ ఏడాది కూడా మండప నిర్మాణానికి అవసరమైన పూర్తి సహకారాన్ని అందించి ఉత్సవాలు ఘనంగా జరగడానికి తోడ్పడ్డారు. వారి కుటుంబ సభ్యులందరిపై గణనాథుడి ఆశీస్సులు సదా ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని కాలనీవాసులు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. 20న మహా అన్నదానంఈ ఉత్సవాల్లో భాగంగా ఈనెల 20వ తేదీ (ఆదివారం) సాయంత్రం భారీ ఎత్తున 'మహా అన్నదాన కార్యక్రమం' నిర్వహించనున్నారు. భక్తులు, పరిసర కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో విచ్చేసి గణపతి స్వామివారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ మరియు కాలనీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున హిల్స్ మెంబర్స్ అసోసియేషన్, కాలనీ నివాసులు, శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో భూగర్భ జలాల డేంజర్ బెల్స్.. భాగ్యనగరంలో నీటి కష్టాలు తప్పవా?



**హైదరాబాద్ :**గ్రేటర్ హైదరాబాద్‌లో ఆందోళనకరంగా పడిపోతున్న భూగర్భ జలాలు గతేడాదితో పోలిస్తే సగటున 5 మీటర్ల మేర తగ్గిన నీటిమట్టం 22 శాతం వర్షపాతం లోటు, పెరిగిన వినియోగమే ప్రధాన కారణం కుత్బుల్లాపూర్‌లో ఏకంగా 39 మీటర్లకు పడిపోయిన నీటిమట్టాలు ఈ నెల వర్షాలు లేకుంటే తీవ్ర నీటి కష్టాలు తప్పవని హెచ్చరిక వర్షాకాలం ముగింపు దశకు చేరుకున్నా గ్రేటర్ హైదరాబాద్ వాసులను భూగర్భ జలాల సమస్య తీవ్రంగా వేధిస్తోంది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడం, మరోవైపు నీటి వినియోగం భారీగా పెరగడంతో భూగర్భ జలాలు అట్టడుగు స్థాయికి పడిపోయాయి. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ఆగస్టు నాటికి సగటు భూగర్భ జలమట్టం ఏకంగా 4.84 మీటర్లు పడిపోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.భూగర్భ జలవనరుల శాఖ విశ్లేషణ ప్రకారం.. ఆగస్టు చివరి నాటికి గ్రేటర్ పరిధిలో సాధారణంగా 460 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, కేవలం 360 మిల్లీమీటర్ల వర్షపాతం మాత్రమే నమోదైంది. ఇది సాధారణం కంటే 22 శాతం తక్కువ. వర్షపాతం లోటు కారణంగా నగరవాసులు తాగునీరు, ఇతర అవసరాల కోసం బోర్లపై ఎక్కువగా ఆధారపడ్డారు. ఈ రెట్టింపు ప్రభావంతో భూగర్భ జలాలు శరవేగంగా అడుగంటిపోయాయి. గతేడాది ఆగస్టులో సగటున 6.36 మీటర్ల లోతులో లభ్యమైన భూగర్భ జలాలు, ప్రస్తుతం 11.20 మీటర్ల లోతుకు పడిపోయాయి. నగరంలోని చాలా ప్రాంతాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. ముఖ్యంగా కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, బాచుపల్లి, శేరిలింగంపల్లి, దుండిగల్, రాజేంద్రనగర్, సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ వంటి కీలక మండలాల్లో భూగర్భ జలాలు 15 నుంచి 20 మీటర్ల కంటే ఎక్కువ లోతుకు చేరాయి. అత్యంత దారుణంగా కుత్బుల్లాపూర్ మండలంలో నీటిమట్టాలు 39 మీటర్లకు పైగా లోతుకు పడిపోవడం గమనార్హం. గ్రేటర్ పరిధిలోని మొత్తం 73 శాతం ప్రాంతంలో భూగర్భ జలాలు 10 మీటర్ల కంటే దిగువన ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ నెలలో భారీ వర్షాలు కురిసి, భూగర్భ జలాలు తిరిగి పుంజుకుంటేనే కొంత ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. లేనిపక్షంలో రానున్న వేసవిలో భాగ్యనగరవాసులు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తున్నారు. సెప్టెంబర్ వర్షపాతమే హైదరాబాద్ భవిష్యత్ నీటి భద్రతను నిర్ధారిస్తుందని వారు అభిప్రాయపడుతున్నారు.

# నాగోల్ హత్య కేసులో నిందితుడు మంత్రి తుమ్మల అనుచరుడే



**హైదరాబాద్** నాగోల్ హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న జేకే మహేష్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అనుచరుడే అని తేలింది. ఏ మాత్రం భయం లేకుండా 'ప్రభుత్వ వాహనం' అని బోర్డు ఉన్న కారులో వచ్చి హత్యకు పాల్పడటం చర్చనీయాంశంగా మారింది.నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బండ్లగూడ ఆనంద్‌నగర్ చౌరస్తా సమీపంలో సోమవారం రాత్రి రౌడీషీటర్ మహమ్మద్ నయీమ్ దారుణ హత్యకు గురయ్యాడు. ఈ కేసులో ఇల్లెందుకు చెందిన రౌడీషీటర్ ఉమామహేశ్వర్ అలియాస్ జేకే మహేష్‌ను ప్రధాన నిందితుడిగా పోలీసులు గుర్తించారు. మహేష్‌తో పాటు మరో ఐదుగురు ఈ హత్యలో పాల్గొన్నట్లు సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా పోలీసులు గుర్తించారు.అయితే జేకే మహేష్ మంత్రి తుమ్మల నాగేశ్వరరావువ అనుచరుడే అని తెలిసింది. మంత్రి తుమ్మల కొడుకు యుగంధర్‌కు అనుచరుడిగా ఉంటూ.. రౌడీషీటర్‌గా చలామణీ అవుతున్నాడు. ఇక దీపదాస్ మున్షీ మైనంపల్లి హనుమంతరావు పార్టీలో చేరాడు. కాంగ్రెస్ నాయకుడు మువ్వా విజయ్ బాబుతో కూడా అతనికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, కాంగ్రెస్ నాయకులతో కలిసి రౌడీ రాజకీయాలు చేస్తాడని సమాచారం. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి.


## లండన్ కు మీనాక్షి నటరాజన్.. తెలంగాణ కాంగ్రెస్ కొత్త ఇన్‌చార్జ్‌గా తమిళనాడు నేత చెల్లకుమార్?



**హైదరాబాద్ :**దేశవ్యాప్తంగా పార్టీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసే దిశగా కాంగ్రెస్ అధిష్ఠానం కీలక కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగ ంగా తెలంగాణతో సహా పలు రాష్ట్రాలకు కొత్త ఏఐసీసీ ఇన్‌చార్జ్‌లను, అలాగే ఐదారు రాష్ట్రాలకు నూతన పీసీసీ అధ్యక్షులను నియమించేందుకు సిద్ధమవుతోంది.ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న మీనాక్షి నటరాజన్ ఉన్నత విద్య కోసం లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు వెళుతుండటంతో ఆమె స్థానంలో తమిళనాడు సీనియర్ నేత, మాజీ ఎంపీ డాక్టర్ ఎ. చెల్లకుమార్‌ను నియమించే అవకాశం ఉందనే వార్తలు రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతున్నాయి.మీనాక్షి నటరాజన్ లండన్ లో ఉండే ఈ పది నెలల కాలం ఆమె ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉండాల్సి రావడంతో, క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ బాధ్యతలను మరొక సీనియర్ నేతకు అప్పగించాలని అధిష్ఠానం నిర్ణయించింది.

# 'ఎనిమీ ప్రాపర్టీ'స్ భూముల్లో ఆక్రమణలు – నాలుగెకరాల్లో తాత్కాలిక నిర్మాణాలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములను కొందరు అక్రమార్కులు కొద్ది రోజులుగా మెల్లిమెల్లిగా ఆక్రమించుకుంటున్నారు. సమీపంలోనే ఓఆర్ఆర్, ఎకో పార్కు, బుద్వేల్ లేఅవుట్, రేడియల్ రోడ్డు–2 జంక్షన్ రావడంతో ఈ భూములకు భారీగా డిమాండ్ పెరిగింది.ఖాళీగా ఉన్న భూములను కబ్జా చేద్దామని సుమారు నాలుగెకరాల్లో ఏకంగా తాత్కాలిక నిర్మాణాలు చేపట్టారు. ఫంక్షన్ హాళ్లు, షెడ్లు నిర్మించేందుకు వీలుగా చకచకా పిల్లర్లను వేస్తున్నారు. కళ్లెదురుగా కనిపిస్తున్నా రెవెన్యూ, జీహెచ్ఎంసీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.సుమారు 1300 ఎకరాలుకొత్వాల్‌గూడలో ఎనిమీ ప్రాపర్టీస్ భూములు సుమారు 1300 ఎకరాల వరకు ఉన్నాయని రెవెన్యూ అధికారులు చెబుతున్నారు. ఇందులో పదుల ఎకరాల్లో దశాబ్దాల క్రితం నుంచి కొందరు రైతులు సాగు చేసుకుని జీవనం కొనసాగిస్తున్నారని చెబుతున్నారు. ఎనిమీస్ ప్రాపర్టీస్‌ను పరిరక్షించాలంటూ కేంద్ర హోంశాఖ ఆదేశించడంతో ఎనిమిదేళ్ల క్రితం అప్పటి ప్రభుత్వం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ, వాటికి రిజిస్ట్రేషన్ల ప్రక్రియను నిషేధించింది.



సర్వేలు, ఆక్రమణల గుర్తింపుతోనే సరిహైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్‌పై రెవెన్యూ అధికారులు ఇటీవలే క్షేత్ర సర్వే చేశారు. రంగారెడ్డి జిల్లాలోని కొత్వాల్‌గూడ, మియాపూర్ పరిధుల్లో వందల ఎకరాలున్నాయని, వీటిలో కొన్ని ఎకరాలను రైతులు ఆక్రమించుకోగా వాటి వివరాలను భూ రికార్డుల్లో రెవెన్యూ అధికారులు నమోదు చేశారు. ఎవరైనా ఆక్రమించుకొని ఉంటే ఆక్రమణలు తొలగించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాలన్న అంశాలపై అధికారులు రిపోర్టు తయారు చేశారు. కొత్వాల్‌గూడలోని ఎనిమీ ప్రాపర్టీస్ భూముల్లో ఆక్రమణలు కూడా ఈ నివేదికల్లో ఉన్నా, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు జీహెచ్ఎంసీ అనుమతులు లేకుండా ఈ భూముల్లో పెద్ద ఎత్తున నిర్మాణాలు కొనసాగుతున్నా అధికారులు ఇటువైపు కూడా రావడం లేదు. దీంతో ఆక్రమణలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయి.ఆ జాబితాలో 13 వేల ఎకరాలు1962లో భారత్‌పై చైనా దండయాత్ర, 1965–71 వరకు జరిగిన ఇండో–పాక్ యుద్ధం తర్వాత వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న భారతీయుల్లో వందల మంది దేశాన్ని వదిలేసి వెళ్లిపోయారు. అనంతరం పాకిస్థాన్, చైనా దేశాల్లో స్థిరపడి ఆయా దేశాల పౌరసత్వం తీసుకున్నారు. ఆ సందర్భంలో ఇక్కడున్న వారి ఆస్తులను 'ఎనిమీ ప్రాపర్టీస్' అంటారు. వీటి సంరక్షణ బాధ్యతలను కస్టోడియన్ ప్రాపర్టీ ఆఫ్ ఇండియా (సెపీ)కి ప్రభుత్వం అప్పగించింది. దేశవ్యాప్తంగా 21 రాష్ట్రాల్లో, 2 కేంద్రపాలిత ప్రాంతాల్లో దాదాపు 13 వేల ఎకరాల భూములున్నట్లు కేంద్ర ప్రభుత్వం వద్ద రికార్డులున్నాయి. ప్రస్తుతం ఈ ఆస్తుల్లో 60 శాతం వరకూ ఆక్రమణలకు గురి అవుతున్నాయి. కోర్టుల్లో వివాదాలు కొనసాగుతున్నాయి.

# సెప్టెంబర్ 17 వేడుకలు: కేంద్ర ఉత్సవాలకు ఉపరాష్ట్రపతి.. రాష్ట్ర కార్యక్రమానికి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ :**సెప్టెంబర్ 17న కేంద్రం, రాష్ట్రం వేర్వేరు పేర్లతో కేంద్ర విమోచన వేడుకలకు అతిథిగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జెండా ఆవిష్కరణ రాష్ట్రంలో 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహణ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర వేడుకలు హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకలకు ఉపరాష్ట్రపతి సి.పి.రాధాకృష్ణన్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. సెప్టెంబర్ 17న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగే కేంద్ర ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి, సీఏపీఎఫ్ బలగాల పరేడ్‌ను పరిశీలించనున్నారు. గత కొన్నేళ్లుగా సెప్టెంబర్ 17న హైదరాబాద్‌లో కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలు నిర్వహిస్తోంది. తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా, కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌కుమార్ తదితరులు కార్యక్రమానికి హాజరుకానున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించనున్నారు.ఇదే



సమయంలో రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబర్ 17ను 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. 32 జిల్లాల కేంద్రాల్లో మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, ప్రజాప్రతినిధులు జెండా ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరిం చనున్నారు.ప్రభుత్వ కార్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, గ్రామపంచాయతీల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరిం చనున్నారు.1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైంది. ఈ రోజును ఏ పేరుతో నిర్వహించాలన్న దానిపై తెలంగాణలో కొన్నేళ్లుగా రాజకీయ భేదాభిప్రాయాలు ఉన్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 2022, 2023లో 'జాతీయ సమైక్యతా దినోత్సవం'గా నిర్వహించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం 2024 నుంచి 'ప్రజా పాలన దినోత్సవం'గా నిర్వహిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం 'హైదరాబాద్ విమోచన దినోత్సవం'గా వేడుకలు నిర్వహిస్తోంది.

# టైర్-2 నగరాల్లో ఐటీ టవర్లు కూడా ఏర్పాటు చేశాం.



**హైదరాబాద్ :**భారత నగరాలను ప్రజల కోసం ఎలా ఉపయోగించుకోవాలనే అంశంపై న్యూఢిల్లీలో జనాగ్రహ నిర్వహించిన 'షెహెరోన్ పే చర్చ'లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో ఉన్న భారత్ ాా× ఎక్స్‌పీరియెన్షియల్ సెంటర్‌ను కేటీఆర్ సందర్శించారు. ప్రజా ప్రయోజనం కోసం ఏఐ పరిష్కారాలపై పని చేస్తున్న వివిధ సంస్థల ప్రతినిధులతో కేటీఆర్ మాట్లాడారు.పార్లమెంటేరియన్లు మహువా మాజీ, ఎస్ నిరంజన్ రెడ్డి, జనాగ్రహ సీఈవో శ్రీకాంత్ విశ్వనాథన్‌లతో జరిగినప్యానెల్ చర్చలో బీఆర్ఎస్ హయాంలో తెలంగాణలో అనుసరించిన ఉత్తమ విధానాలు, పద్ధతుల గురించి కేటీఆర్ మాట్లాడారు. నగర పాలక సంస్థలకు నిధుల లభ్యత అనేది ఒక పెద్ద చాలెంజ్ అని... మన నగరాలను వేధిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి వినూత్నమైన, అందరినీ కలుపుకుపోయే పరిష్కారాలు అవసరమని ఈ సందర్భంగా కేటీఆర్ అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌పై భారాన్ని తగ్గించేందుకు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రాజెక్టుల గురించి కేటీఆర్ వివరించారు.

# గాడిద దొంగలు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు




**హైదరాబాద్ :** ఆ గాడిద దొంగ కేసు ఎవరైతే ఎదుర్కొంటున్నరో ఆ ఎమ్మెల్సీ (బల్మూరి వెంకట్) నిన్న ప్రెస్‌మీట్‌లో ఆయనకు స్క్రిప్ట్ ఎవరు రాసిచ్చారో కానీ ఆసక్తికర విషయం చెప్పిండని బీఆర్ఎస్ నాయకుడు పుట్టా విష్ణు అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆయననట పది సంవత్సరాలు ప్రతిపక్షంలో పోరాడితే కేటీఆర్ పీఏ ఎవరో, పీఆర్వో ఎవరో ఆయనే గుర్తు పట్టలేదట..అట్లాంటిది పోలీస్ స్టేషన్‌లో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఎట్లా గుర్తు పట్టిర్రు అంటడు.. మేం కూడా ఈ గాడిద దొంగ సన్నాసికి అదే చెప్తున్నం. మెడకాయ మీద తలకాయ ఉండి.. తలకాయలో గుజ్జుంటే నువ్వు 10 సంవత్సరాలు రాజకీయంలో ఉండి.. ప్రతిపక్షంలో ఉండి పోరాడితేనే నువ్వు గుర్తు పట్టని కేటీఆర్ పీఏ, పీఆర్వోను ఎవరో బస్తీలో పోరలు డీజే అనుమతి కోసం వచ్చినోళ్లు 15–20 మంది లోపలికి వచ్చి ఇంటరాగేషన్ రూంలో మాస్కులు పెట్టుకొని వాళ్లంతా ఒకేసారి గుర్తు పట్టి దాడిచేస్తారా..? అని అడిగారు.ఒక స్క్రిప్ట్ చెప్పే ముందు ఆ చదివే స్క్రిప్ట్‌లో కూడా ఇది నమ్మశక్యంగా ఉంటుందా..? లేదా..? ప్రజలు నమ్ముతరా.. లేదా.. ? అనే కనీస ఆలోచన కూడా లేకుండా ఏది రాసిస్తే అది చెప్పడమే.. అంటూ పుట్టా విష్ణు ఫైర్ అయ్యారు. గాడిద దొంగలు, రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేసిన సన్నాసులు కూడా నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారు. పొద్దున్న లేస్తే దూషించడమే పనిగా పెట్టుకున్నారు. ఎన్నికల ముందు దళితులకు ఎన్నో హామీలు ఇచ్చిన కాంగ్రెస్ నాయకులు, వాటిని అమలు చేయలేక ఇలా ప్రతిపక్షాలను తిట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారు. ఇకనైనా హామీల మీద దృష్టి పెట్టకపోతే

# హైదరాబాద్‌లో ట్రాఫిక్, కాలుష్యానికి చెక్! నగరానికి నలుదిక్కులా నాలుగు బస్ టెర్మినల్స్

**హైదరాబాద్ :** ఐటీ, భారీ పరిశ్రమలతో పాటు జీసీసీలు ఏర్పాటుకు సైతం హైదరాబాద్ అడ్డాగా నిలుస్తోంది. దీంతో పాటు ఇతర నగరాలతో పోలిస్తే తక్కువ ఖర్చుతోనే నివాసం ఉండటానికి ఆమోదయోగ్యమైన సిటీగా? వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీని వల్ల రాష్ట్రంలోని జిల్లాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల ప్రజలు సైతం భారీగా నగరానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో నగరంలో రోజురోజుకూ ట్రాఫిక్ పెరుగుతోంది. ప్రభుత్వం దీన్ని దృష్టిలో ఉంచుకొని వాహన కాలుష్యాన్ని తగ్గించడం, ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు అవసరమైన ప్రణాళికలు రచిస్తోంది. ఈ మేరకు నగరం చుట్టూ నాలుగు ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది.

**ఆధునిక వసతులతో టెర్మినల్స్ ఏర్పాటు**

హైదరాబాద్ మహానగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యానికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం విడుదల చేసిన ఓ




ప్రకటనలో గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లో బస్సు టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని ఆయన వెల్లడించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా ప్రయాణీకులు వేచి ఉండేలా వెయిటింగ్ హాళ్లు, వాహనాలకు పార్కింగ్ సదుపాయాలు సహా ఆధునిక వసతులతో ఈ టెర్మినల్స్‌ను రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. నగరాన్ని సుస్థిర ప్రజా రవాణా కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.గాజులరామారం : ఇక్కడ బస్ టెర్మినల్‌ను ఏర్పాటు కోసం సుమారు 100 ఎకరాల భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉంది.శంషాబాద్ : రాజీవ్ గాంధీ అంతర్జాతీ అయ విమానాశ్రయానికి ప్రజారవాణాను మరింత మెరుగుపరిచేలా అక్కడికి వెళ్లే బస్సుల కోసం శంషాబాద్ పరిసర ప్రాంతాల్లో 150 ఎకరాలను కేటాయించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు తగిన అంశాలను పరిశీస్తోంది.ఎల్బీనగర్, ఘట్‌కేసర్ : ప్రయాణికుల రద్దీని తట్టుకునేలా ఎల్బీనగర్, ఘట్‌కేసర్ ప్రాంతాల్లోనూ ప్రభుత్వం బ‌ ‌ టెర్మినల్స్ ఏర్పాటు చేయనుంది.లాస్ట్ మైల్ కనెక్టివిటీహైదరాబాద్ శివారులో బస్ టెర్మినల్స్ వద్ద దిగే ప్రయాణికులు నగరంలోని వివిధ ప్రాంతాలకు సులభంగా చేరుకునేలా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేస్తారు. ఇందులో భాగంగా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలుతో పాటు ఎంఎంటీఎస్ సేవలను సైతం పూర్తిగా అనుసంధానం చేయనున్నారు. నగర ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి రానున్న రోజుల్లో 2,200 సరికొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టనున్నారు. వీటి ద్వారా కొత్తగా ఏర్పాటు చేయనున్న టెర్మినల్స్‌ను నగరంలోని అన్ని ప్రధాన ప్రాంతాలతో సమన్వయం చేస్తూ సిటీ బస్సు సేవలు కల్పించనున్నారు.శివార్లకే పరిమితం కానున్న ప్రైవేట్ బస్సులు! హైదరాబాద్‌లో ఇతర రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులను ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రిపూట పెద్ద సంఖ్యలో రోడ్లపై తిరగడం వల్ల ట్రాఫిక్ రద్దీ, కాలుష్యం రెండూ పెరుగుతున్నాయని మంత్రి పొన్నం పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాష్ట్రాల నుంచి వచ్చే అంతర్రాష్ట్ర బస్సులతో పాటు ఇతర జిల్లాల నుంచి నగరానికి వచ్చే బస్సులను కూడా ఇకపై నగరంలోకి ప్రవేశించకుండా తగిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపారు. నిబంధనల ప్రకారం యూజర్ ఛార్జీలను వసూలు చేస్తూ ప్రైవేట్ బస్సులను సైతం ఈ టెర్మినల్స్ నుంచే నడిపే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఈ విధానాన్ని అమలు చేస్తే నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..